మెదక్ | సంగారెడ్డి | సిద్దిపేట వార్త

# గురుకులం అల్లాదుర్గంలోనే ఏర్పాటు చేయాలి

## కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన జెఏసి నాయకులు

**అల్లాదుర్గం, జూలై 25, ప్రభాతవార్త:** మెదక్ జిల్లా అల్లాదుర్గం సబ్ డివిజన్‌కు మంజూరైన బీసీ గురుకుల పాఠశాల అల్లాదుర్గంలోనే కొనసాగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ రాజర్షిషాకు జేఏసీ నాయకులు మంగళవారం వినతిపత్రం అందజేశారు. గత నాలుగేళ్ల క్రితం చుట్టు పక్కల ప్రాంతాలు మండలాల పేద విద్యార్థుల కోసం జ్యోతిరావు పూలే గురుకుల పాఠశాల అల్లాదుర్గంకు మంజూరైన అధికారులు, పాలకుల నిర్లక్ష్యం వల్ల నియోజకవర్గానికి 90 కిలో మీటర్ల దూరంలో ఉన్న పటాన్‌చెరువు మండలం చిన్నకంచర్ల గ్రామంలో కొనసాగించారని అన్నారు. గురుకుల పాఠశాలను వేరే ప్రాంతానికి తరలించకుండా అల్లాదుర్గంలోనే కొనసాగించేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో అల్లాదుర్గం అసెంబ్లీ నియోజకవర్గ సాధన సమితి అధ్యక్షులు కంచరి బ్రహ్మం, జేఏసీ నాయకులు కాల రాములు, రమేష్ పాల్గొన్నారు.

# వర్షానికి కూలిన ఇళ్లు.. ఒకరు మృతి

**టేక్మాల్, జూలై 25 ప్రభాతవార్త:** కురుస్తున్న వర్షానికి టేక్మాల్, పల్వంచ గ్రామాల్లోన పాత ఇండ్లు కూలిపోగా టేక్మాల్‌లో ఒకరు మృతి చెందారు. టేక్మాల్ గ్రామానికి చెందిన బత్తిని రమేష్(42) కొన్నిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. సోమవారం రాత్రి కురిసిన వర్షానికి వారి ఇల్లు కూలి పోయంది. దీంతో అతడిని పక్కింటివారు బయటకు తెచ్చి అరుగుపై పడుకో బెట్టారు. చలికి రమేష్ మృతిచెందినట్లు స్థానికులు చెబుతున్నారు. మృతుడిని భార్య వదిలేసింది. మృతుడు తమ్ముడు బత్తిని కిషన్, భార్య భాగ్యకు నలు గురు పిల్లలున్నారు. ఇల్లు కూలిపోవడంతో నిరాశ్రయులయ్యారు. కాగా టేక్మాల్ డిప్యూటీ తహసీల్దార్ మధుసూదన్, ఆర్ఐ శ్రీకాంత్ సంఘటనా స్థలానికి చెరుకొని వారి కుటుంబ సభ్యులకు తక్షణ సాయంగా రూ.3,000 అందజేశారు. మానవత ధృక్పదంతో స్థానికులు ఆర్థిక సహాయాన్ని అందజేసి దహన సంస్కారాలు నిర్వహించారు. అలాగే మండల పరిధిలోని కంది దుర్గయ్య ఇల్లు వర్షానికి కూలిపోయింది ఎలాంటి ప్రాణ నష్టం జరగలేదు. బాధితులను ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు కోరుతున్నారు.



వరద నీటితో నిండుకున్న సింగూరు ప్రాజెక్టు దృశ్యం

## సింగూరు ప్రాజెక్టులో జలకళ

**పుల్కల్, జూలై 25, ప్రభాతవార్త:** ఉమ్మడి పుల్కల్ మండలంలోని సింగూరు ప్రాజెక్టు ఇటీవల ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో నిండుకుండలా నిండుకుంది. 10 రోజులుగా ఏకదాటిగా కురిసిన వర్షాలతో ప్రాజెక్టు నిండుకోవడం, వర్షాలు తగ్గుముఖం పట్టడంతో ప్రాజెక్టుకు పర్యాటకుల తాకిడి పెరిగింది. ప్రతి సంవత్సరం జూలై మాసంలోనే ప్రాజెక్టు పూర్తిగా నిండే దశకు చేరుకునేదని, ఈ సంవత్సరం వర్షాలు ఆలస్యంగా కురువడం ప్రారంభం అవడంతో ప్రాజెక్టు పూర్తిగా నిండుకోలేదని తెలుస్తోంది. జులై చివరి నుంచి ఆగస్టు మొదటి వారంలో అధికంగా వర్షాలు పడితే తప్ప ప్రాజెక్టు పూర్తిగా నిండుకునే అవకాశం లేదని, అధికారులు అంచనా వేస్తున్నారు. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 29.917 టిఎంసీలు కాగా ప్రస్తుతం ప్రాజెక్టులో 21.479 టీఎంసీల నీరు నిల్వ ఉందని, 2730 క్యూసెక్కులు ఇన్ ఫ్లో వరద రూపంలో వస్తుండగా 385 క్యూ సెక్కుల నీరు అవుట్ ఫ్లో ఉన్నదని ప్రాజెక్టు డిప్యూటీ డిఈ నాగరాజు పేర్కొన్నారు. .

## ఏడుపాయల పాలక మండలి నియామకం

**పాపన్నపేట, జూలై 25,ప్రభాతవార్త:** ఏడుపాయల వనదుర్గా భవాని మాత ఆలయ పాలక మండలి సభ్యులను నియమిస్తూ దేవాదాయ శాఖ కార్యదర్శి అనిల్‌కుమార్ ఉత్తర్వులు జారీచేశారు. సభ్యులుగా బాలాగౌడ్, మాణెమ్మ, సిద్దిరాములు, వెంకటేశం, మనోహర్, రాఘువీర్, మరు మాల నాగభూషణం, మోహన్‌రావ్, సాయిలు, పెంటయ్య, చక్రపాణి, యాదాగౌడ్, బాగారెడ్డి, శ్రీనివాస్‌రావులను నియమించగా ఎక్స్ అఫీషియో సభ్యులుగా అర్చకులు రావికోటి శంకర్ శర్మను నియమించారు. కొత్తగా నియమితులైన పాలక మండలి కాల పరిమితి ఒక ఏడాది కాలం ఉంటుందని అనిల్ కుమార్ జారీ చేసిన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

## మొక్కలు నాటడమే కాదు సంరక్షించాలి

### జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్



చందాపూర్‌లో పర్యటిస్తున్న జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్

**తొగుట, జూలై 25, ప్రభాతవార్త :** మొక్కలు నాటడం ఎంతో ముఖ్యమో వాటిని పరిరక్షించడం అంతే ముఖ్యమని జిల్లా అదనపు కలెక్టర్ గరీమ అగర్వాల్ అన్నారు. మంగళవారం మల్లన్నసాగర్ కట్ట కిద చందాపూర్ గ్రామ పంచాయతీ ఆధ్వర్యంలో 10 ఎకరాలలో 6897 మొక్కలు నాటాలని ఇప్పటివరకు 1300 మొక్కలను నాటారని మిగతా మొక్కలు త్వరగా పూర్తిచేసి ఈ వనాన్ని జిల్లాలోనే మొదటి స్థానంలో నిలపాలన్నారు. మంగళవారం ఆమె చందాపూర్‌లో పర్యటించి మొక్కలు నాటే కార్యక్రమాన్ని పరిశీలించారు. చందాపూర్ గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీసుకునేలా చూడాలన్నారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు బొడ్డు నరసింహులు మాట్లాడారు. ఈ సందర్భంగా ఎపిఓ సరిగా విధులు నిర్వహించడం లేదని ఇక్కడి నుంచి బదిలీ చేయాలని సర్పంచ్‌ల సంతకాలు సేకరించి వినతి పత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో పీడీ చంద్రమోహన్‌రెడ్డి, ఎంపిడివో శ్రీధర్, పిఆర్ఐ రామకృష్ణారెడ్డి, ఇరిగేషన్ ఎఈ మంజుల, ఎపిఓ కిషన్‌తో పాటు పాల్గొన్నారు.

## నిండుకుండలా చెరువులు



అలుగు పారుతున్న చెరువు వద్ద బిఆర్ఎస్ నాయకులు

**గుమ్మడిదల, జూలై 25, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గత కొద్ది రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు సుమారు అన్ని చెరువులు నిండు కుండలా ఉన్నాయని స్థానిక నాయకులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బొంతపల్లి ఉపసర్పంచ్ సంజీవరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆలేటి శ్రీనివాస్‌రెడ్డి టిఆర్ఎస్ నాయకులతో కలిసి అలుగు పారుతున్న ఆల్క చెరువును సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షానికి మండల పరిధిలోని సుమారు అన్ని చెరువులు నిండుకుండలా ఉన్నాయని అదే విధంగా బొంతపల్లి, వీరన్నగూడెం గ్రామ సరిహద్దులోఉన్న ఆల్కచెరువు అలుగు పారుతున్నందున రైతుల కళ్ళల్లో ఆనందం చూస్తున్నమన్నారు. అయినప్పటికీ ప్రజలు అప్రమత్తంగా ఉంటూ పాత ఇళ్ళల్లో ఉండకుండా సురక్షిత ప్రాంతాల్లో ఉండాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో వీరన్నగూడెం ఉపసర్పంచ్ కుమార్, బిఆర్ఎస్ నాయకులు తదితరులున్నారు.

## సమాచారం ఇవ్వకుండా సభను ఎలా నిర్వహిస్తారు?

### ఎంపిటిసి జయమ్మ ఆగ్రహం

**చిన్నశంకరంపేట, జూలై 25, ప్రభాతవార్త:**

**చిన్నశంకరంపేట, జూలై 25 ప్రభాతవార్త :** ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వకుండా సభను ఎలా నిర్వహిస్తారని అంబాజీపేట ఎంపీటీసీ సభ్యురాలు జయమ్మ ఆగ్రహం వ్యక్తం చేశారు. గత సమావేశంలో కూడ ఎంపీడీవో, సూపరింటెండెంట్‌లు సమాచారం ఇవ్వలేదన్నారు. మహిళా ఎంపీటీసీ సభ్యురాలినని చిన్నచూపు చూడటం తగదన్నారు. ప్రజల ఓటు వేసి గెలిపించిన నాయకులమని, సమాచారం ఇవ్వకపోతే ఎవరితో చర్చించాలని ఎంపీడీవోను ఆమె ప్రశ్నించారు. తీరు మార్చుకోకపోతే గ్రామ ప్రజలచే పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేస్తామని హెచ్చరించారు.

# ప్రభుత్వ పాఠశాలల్లోని సమస్యలను పరిష్కరించాలి

## జిల్లా పరిషత్ స్థాయి సంఘం సమావేశంలో ఎమ్మెల్యే రఘునందన్‌రావు



మాట్లాడుతున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలను డీఈఓ సందర్శించి ఏవైనా సమస్యలు ఉంటే వెంటనే పరిష్కరించడానికి చర్యలు తీసుకోవాలని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్‌రావు సూచించారు. జిల్లా కేంద్రంలోని జిల్లా పరిషత్ కార్యాలయంలో మంగళవారం 2,3, 4వ స్థాయిసంఘ సమావేశాలు వ్యవసాయం, గ్రామీణ అభివృద్ధి, విద్య, వైద్యంపై జిల్లా పరిషత్ చైర్మన్ వేలేటి రోజాశర్మ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడారు. జిల్లా వైద్యాశాఖ అధికారి జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉన్న ఆసుపత్రులను సందర్శించి వైద్యులు, సిబ్బంది విధులు సక్రమంగా నిర్వహించేలా చూడాలన్నారు. మారు మూల గ్రామాల్లో వైద్యం అందక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలన్నారు. దుబ్బాకలో ఉన్న గ్రంథాలయం అందుబాటులో లేదని అందుబాటులోకి తీసుకవచ్చి పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను ఉంచాలన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ప్రతి రోజు చెత్త ట్రాక్టర్లతో చెత్తను సేకరించాలన్నారు. తడి, పొడి చెత్తను వేర్వేగా సేకరించాలన్నారు. సమావేశాలలో జడ్పీటిసి సభ్యులు సూకురి లక్ష్మి, శ్యామల నాగరాజు, గిరికొండల్‌రెడ్డి, శ్రీహరిగౌడ్, సీఈవో రమేష్, అధికారులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సిపిఐ నాయకులు

## సిపిఐపై మంత్రి అనుచిత వ్యాఖ్యలు సరికాదు

**బెజ్జంకి, జూలై 25, ప్రభాతవార్త :** సీపీఐ పార్టీ ఒక జాతీయ, ఉద్యమ పార్టీ అని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పోతిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు. మంగళవారం సీపీఐ నాయకుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అయన మాట్లాడారు. ఇటీవల రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి తన్నీరు హరీష్‌రావు ఓ సమావేశంలో మాట్లాడుతూ కమ్యూనిస్టులకు కార్యకర్తలు లేరని, పార్టీల మాయలో పడొద్దని వ్యాఖ్యాలు చేయడం సిగ్గుచేటన్నారు. సీపీఐ పార్టీ అంటేనే బడుగు బలహీన వర్గాల పార్టీ అని ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం అండగా నిలిచి ప్రజల పక్షాన ఉద్యమించే ఎకైక పార్టీ సీపీఐ అన్నారు. మంత్రి హరీష్‌రావు సీపీఐ అనుచిత వ్యాఖ్యాలు చేయడం అయన విజ్ఞతకే వదిలేస్తున్నామన్నారు. కార్యకర్తలే కాకుండ దేశంలో అనేక రంగాల్లో పని చేసే కార్మికులు, కమ్యూనిస్ట్ పార్టీ వైపు ఉంటారన్నారు. మంత్రి పార్టీపై చేసిన వ్యాఖ్యాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని లేదంటే తగిన మూల్యం చెల్లించక తప్పదన్నారు. సమావేశంలో పార్టీ నాయకులు నిమ్మ ధర్మరెడ్డి, దొంతరవేణి మహేష్, కట్యూరి నరేష్, కుంభం రాములు తదితరులు పాల్గొన్నారు.



దుబ్బాకలో పెద్ద చెరువును పరిశీలిస్తున్న ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి

# నిండుకుండలా దుబ్బాక చెరువులు

## మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి

**దుబ్బాక, జూలై 25, ప్రభాతవార్త:** దుబ్బాక పట్టణ పరిధిలో పెద్ద చెరువును ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం కేసీఆర్ పాలనలో సకాలంలో వర్షాలు కురువడం పంటలు పండడం గ్రామ గ్రామనికి చెరువులు కుంటలు నీటి కుండలా నిండుకొని ఉన్నాయన్నారు. తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారుల ఆర్థిక అభివృద్ధి కోసం ఉచితంగా చేపల పంపిణీ చెయడం జరుగుతుందన్నారు. తెలంగాణ సర్కార్ పాలనలో ప్రతి వర్గం ఆర్థికంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యాక్రమంలో అక్బర్‌పేట భూంపల్లి మండల బిఆర్ఎస్ అధ్యక్షుడు జీడిపల్లి రవి, గన్నె భూంరెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, బండి రాజు, మూర్తి శ్రీనివాస్ రెడ్డి, దొమ్మట భూపాల్ , బిఆర్ఎస్ నాయకులు, తదితరులు ఉన్నారు.

## సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి : ఎంపిపి

**చిన్నశంకరంపేట, జూలై 25, ప్రభాతవార్త:**

ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని ఎంపీపీ ఆవుల భాగ్యలక్ష్మీరెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో సమావేశ మందిరంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆమె పాల్గొని మాట్లాడారు. మండల వ్యాప్తంగా 29 సర్పంచులకు గాను కేవలం మిర్జాపల్లి, వెంకట్‌రావుపల్లి గ్రామాల సర్పంచులు హాజరుకావడం పట్ల ఆమె ఆగ్రహం వ్యక్తం చేశారు. సభకు హాజరుకాని సర్పంచులకు, ప్రభుత్వ అధికారులకు నోటీసులు అందించి చర్యలను తీసుకుంటామన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున గ్రామాలలో, ఇళ్లలో నీరు నిలువ ఉంచకుండా ఉండేలా చూడాలని పంచాయతీ కార్యదర్శులకు సూచించారు. అధికార పార్టీ నాయకులు అధికార బలంతో ఎంపీటీసీలకు సమాచారం ఇవ్వకుండా గృహలక్ష్మీ, బీసీ కులవృత్తుల జాబితాను ఎంపిక చేస్తున్నారని వైస్ ఎంపీపీ సత్యనారాయణ గౌడ్ ఆరోపించారు. ఎలాంటి పక్షపాతం లేకుండా లబ్ధిదారుల ఎంపిక చేయాలని ఆయన డిమాండ్ చేశారు. గజగట్లపల్లి, టీ మాందాపూర్ గ్రామాలలో విద్యుత్తు తీగలు చాల కిందకి ఉన్నాయని చాలా చోట్ల విద్యుత్తు స్తంబాలు శిథిలావస్థకు చేరాయని, విద్యుత్తు అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రవీణ్, పశువైద్యాధికారి గీతా మాలిక, ఏపీఎం లక్ష్మీనారాయణ, ఆర్‌డబ్లూఎస్ ఏఈ సాయి నిఖిలా, ఏఈవో శ్రీనివాస్, సూపరిండెంట్ అశోక్, సర్పంచులు శ్రీనివాస్‌రెడ్డి, లక్ష్మీపతి, వివిధ గ్రామాల ఎంపీటీసీలు, పాల్గొన్నారు.




మాట్లాడుతున్న ఎంపీపీ భాగ్యలక్ష్మీ




పటాన్‌చెరువులో ర్యాలీ నిర్వహిస్తున్న సీఐటీయు నాయకులు

## మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రాజీనామా చేయాలి

### - సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు పాండురంగారెడ్డి

**పటాన్‌చెరువు, జూలై 25, ప్రభాతవార్త:** మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి తన పదవికి తక్షణమే రాజీనామా చేయాలని సీఐటీయు రాష్ట్ర కమిటీ సభ్యులు పి. పాండురంగారెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం సీఐటీయు ఆధ్వర్యంలో పట్టణంలోని జాతీయ రహదారిపై కేంద్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో మే నెలలో మహిళలను నగ్నంగా ఊరేగించిన ఘటనలో దుండగులను వెంటనే కటినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. సామూహికంగా లైంగిక దాడికి పాల్పడ్డారన్నారు. మణిపూర్‌లో మహిళలపై జరుగుతున్న దాడుల విషయంలో సమాజం తలదించుకోవలసి వస్తుందన్నారు. దీనికి కారణం మణిపూర్ రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వాలదే బాధ్యత అన్నారు. మణిపూర్ రాష్ట్ర ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో మహిళలకు రక్షణ కల్పించే విషయంలో బిజెపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. తెగల మధ్యన చిచ్చుపెట్టి రాజకీయ లబ్దిపొందాలని కేంద్రం చూస్తుందని మండిపడ్డారు. ఇంత జరిగిన పార్లమెంట్‌లో చర్చించడానికి ప్రధానమంత్రి సిద్ధంగా లేకపోవడం అత్యంత దారుణమన్నారు. ప్రశాంతమైన వాతావరణం ఉన్న మణిపూర్ రాష్ట్రంలో గత 2 నెలలుగా గొడవలు జరుగుతున్న శాంతి భద్రతలను కాపాడడంలో ప్రభుత్వాలు పూర్తిగా విఫలమైన్నాయని విమర్శించారు. మహిళలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే దిగివచ్చి దోషులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో మణిపూర్ ప్రజలకు అండగా దేశవ్యాప్త ఉద్యమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయు జిల్లా కోశాధికారి ఎన్.నర్సింహారెడ్డి, ఉపాధ్యక్షులు బి.నాగేశ్వర్‌రావు, సీఐటీయు నాయకులు సుధాకర్, బి.పాండురంగారెడ్డి, శ్రీనివాస్, వెంకటేష్, కిరణ్, రాంచందర్, మనిరాజు, సంజీవ్ తదితరులు పాల్గొన్నారు.

## గజ్వేల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా జాన్‌రెడ్డి

**గజ్వేల్, జూలై 25 (ప్రభాతవార్త):** గజ్వేల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎ.జాన్‌రెడ్డి మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం సిద్దిపేట సిపి ఎన్.శ్వేతను మర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్కను అందజేశారు. ఈ సందర్భంగా సిపి శ్వేత మాట్లాడుతూ గజ్వేల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో శాంతిభద్రతలకు భంగం కలుగకుండా విధులు నిర్వహించాలని, ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి యొక్క సమస్యలు పరిష్కరించాలని సూచించారు. ఇదిలా వుండగా గజ్వేల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు స్వీకరించిన జాన్‌రెడ్డి 2009 బ్యాచ్ ఎస్ఐగా ఉమ్మడి నిజామాబాద్ జిల్లాలో పనిచేయగా 2021లో సిఐగా పదోన్నతి పొంది కామారెడ్డి జిల్లాలో, నిజామాబాద్ పోలీస్ కమిషనరేట్ రుద్రూర్ సర్కిల్ సిఐగా పనిచేస్తూ బదిలీపై గజ్వేల్‌కు వచ్చారు.



సిపి శ్వేతకు పూల మొక్కను అందజేస్తున్న సిఐ జాన్‌రెడ్డి

## బిజెపి పాలనలో మహిళలకు రక్షణ ఏది...!?

### -సిపిఐ జిల్లా కార్యదర్శి మంద పవన్



మోడీ దిష్టిబొమ్మను దగ్ధం చేస్తున్న సిపిఐ నాయకులు

**హుస్నాబాద్, జూలై 25, ప్రభాతవార్త :** బిజెపి పాలనలో మహిళలకు రక్షణ కరువైదని సిపిఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్ అన్నారు. మణిపూర్ ఘటనను నిరసిస్తూ మంగళవారం పార్టీ నాయకులతో కలసి పట్టణంలోని అణభేరి సింగిరెడ్డి అమరుల భవన్ నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నల్ల జెండాలతో ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ చౌరస్తాలో మోడీ చిత్రపటాన్ని దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మంద పవన్ మాట్లాడుతూ మణిపూర్ రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచారాలు, ఘటనలకు కారకులను వెంటనే గుర్తించి బహిరంగంగా ఉరితీయాలన్నారు. ఈ ఘటనకు బాధ్యులైన సిఎం బీరన్‌సింగ్‌ను తక్షణమే భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఘటన జరిగి మూడు నెలలు గడుస్తున్నా ప్రధాని మోడీ ఎందుకు నోరుమెదపడంలేదని ప్రశ్నించారు. ఈ ఘటనకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోడీ రాజీనామా చేయాలన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రజాస్వామ్యం పెను ప్రమాదంలో పడిపోయిందని, ఏండ్ల పాలనలో దేశంలోని మహిళలకు రక్షణ పూర్తిగా కరువైందనేందుకు ఈ ఘటనే నిదర్శనమన్నారు. దేశంలో దళితులు, మైనారిటీలపై ఆర్ఎస్ఎస్, సంఘ్‌పరివార్ గుండాలే దాడులకు పాల్పడుతున్నారని అర్థమౌతోందన్నారు. మోడీ ప్రభుత్వం ప్రజల కొరకు పనిచేయడం లేదని, దోచుకునే సంపన్నులకు మోడీ పాలన సాగుతోందని విమర్శించారు. కార్య క్రమంలో ఆ పార్టీ జిల్లా కౌన్సిల్ సభ్యులు గడిపె మల్లేష్, కొమ్ముల భాస్కర్, గోపి, రజిని, పద్మ, జేరిపోతుల జనార్థన్, సంజీవరెడ్డి, శ్రీనివాస్, శంకర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

## దేశానికి ఆదర్శంగా తెలంగాణ రాష్ట్రం

### మహారాష్ట్ర సర్పంచుల బృందం



గజ్వేల్ సమీకృత మార్కెట్‌లో పరిశీలిస్తున్న సర్పంచ్‌ల బృందం

**గజ్వేల్, జూలై 25 (ప్రభాతవార్త):** దేశానికే గుజరాత్ రాష్ట్రం రోల్ మోడల్ అని కేంద్ర ప్రభుత్వం అంటుంది కానీ గుజరాత్ కాదు తెలంగాణ రాష్ట్రం అని మహారాష్ట్రకు చెందిన సర్పంచుల బృందం కితాబిచ్చింది. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని పలు అభివృద్ధి పనులను పరిశీలించడానికి మహారాష్ట్రకు చెందిన వంద మంది సర్పంచుల బృందం పర్యటించింది. బృందానికి గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళిగుప్తలు స్వాగతం పలికారు. అనంతరం పట్టణంలోని సమీకృత మార్కెట్, మిషన్ భగీరథ సంప్‌హౌజ్‌తో పాటు పట్టణంలో జరిగిన అభివృద్ధి పనులను దగ్గరుండి చూపించారు. ఈ సందర్భంగా మహారాష్ట్ర సర్పంచులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం అతి తక్కువ రోజుల్లోనే అభివృద్ధి చెందిందన్నారు. తెలంగాణ అభివృద్ధి ముందు గుజరాత్ అభివృద్ధి ఫెయిల్ అయ్యిందన్నారు. తెలంగాణ లాగా మహారాష్ట్ర కూడా అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ లాంటి నాయకుడు మాకు అవసరమన్నారు. తెలంగాణలో రోడ్డు వ్యవస్థ, అడవుల అభివృద్ధి, మంచినీటి సౌకర్యం, సాగు నీరు వంటి రంగాలలో రాష్ట్రం పురోభివృద్ధి చెందిందన్నారు. భారతదేశం అభివృద్ధి చెందాలంటే కెసిఆర్ లాంటి నాయకుడు యావత్ దేశానికే అవసరమన్నారు. గజ్వేల్‌లో సమీకృత మార్కెట్ బాగుందని, ఇలాంటి మార్కెట్‌ను ఎప్పుడు ఎక్కడ చూడలేదన్నారు. పటిష్టమైన గ్రామ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసి గ్రామాల్లో ప్రజల చేతుల్లో సంపద పెంచిన ఘనత సిఎం కెసిఆర్‌దే అన్నారు. వారి వెంట మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, మార్కెట్ కమిటీ కార్యదర్శి జాన్‌వెస్లీ, మహారాష్ట్ర ప్రజాప్రతినిధులు ఉన్నారు.

# మణిపూర్‌లో శాంతిభద్రతలను నెలకొల్పాలి

## సిఐటియు జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్



నిరసన వ్యక్తం చేస్తున్న ప్రజాసంఘాలు

**సిద్దిపేట, ప్రభాతవార్త ప్రతినిధి :** మణిపూర్ రాష్ట్ర ప్రజలలో అనైక్యత సృష్టిస్తూ బిజెపి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తున్నదని మణిపూర్‌లో శాంతి భద్రతలను, సాధారణ పరిస్థితులను నెలకొల్పలేని సిఎంను వెంటనే భర్తరఫ్ చేయాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కాముని గోపాలస్వామి, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రాళ్లబండి శశిధర్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సిద్దిపేట బిజెఆర్ చౌరస్తావద్ద ప్ల కార్డులతో నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగించి, లైంగిక దాడికి పాల్పడి హత్య చేయడం సభ్య సమాజం తలదించుకునేలా ఉందన్నారు. మణిపూర్‌లో అటవిక పాలన సాగుతుందా ప్రజాస్వామ్యబద్ధంగా పరిపాలన చేస్తున్నారో అర్థం కావడం లేదన్నారు. ఇంత జరుగుతున్నా కేంద్రంలోని బిజెపి మోడీ ప్రభుత్వం సుప్రీంకోర్టు జోక్యం చేసుకొని మందలించేవరకు మణిపూర్ పరిస్థితులపై మాట్లాడడం లేదన్నారు. పార్లమెంట్‌లో విపక్షాలు స్తంభింపచేస్తే తప్ప మణిపూర్ ఘటనలపై మాట్లాడుతున్నారని తెలిపారు. మూడు నెలలుగా ఇంటర్‌నెట్ బంద్ చేసి అక్కడి పరిస్థితులను బయట ప్రపంచానికి తెలియకుండా అరాచకాలు సృష్టిస్తున్న కేంద్రం పట్టించుకొని సాధారణ పరిస్థితులను నెలకొల్పకపోవడం వెనక రాజకీయ కుట్ర దాగి ఉందన్నారు. రాజకీయ లబ్ధికోసం ప్రజల మానప్రాణాలతో చెలగాటమాడడం మతోన్మాద శక్తులకు కొత్త కాదన్నారు.

మణిపూర్‌లో శాంతిభద్రతలను నెలకొల్పి ఆదివాసి మహిళలను నగ్నంగా ఊరేగించి అత్యాచా రం చేసి హత్య చేసిన వారిని కఠినంగా శిక్షించాలని మతసామరస్యాన్ని కాపాడాలన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ, ప్రజాసంఘాల నాయకులు చొప్పరి రవికుమార్, తునికి మహేష్, ప్రజాసంఘాల నాయకులు రాయనర్సు, మల్లయ్య, యాదగిరి పాల్గొన్నారు.

## కుక్కల దాడిలో బాలుడికి గాయాలు

**కంది, జూలై 25, ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని డబుల్ బెడ్ రూం ఇండ్ల సముదాయం వద్ద కుక్కలు స్వైర విహారం చేస్తున్నాయిన కాలనీ వాసులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం కాలనీ పరిసరాల్లో ఆడుకుంటున్న విద్యార్థిపై కుక్క దాడి చేసి గాయపర్చగా చికిత్స నిమిత్తం ఆసుపత్రికి తరలించినట్లు కాలనీ వాసులు పేర్కొన్నారు. బాలుడిపై దాడి చేసి కుక్క మృత్యువాత పడిందన్నారు. డబుల్ బెడ్ రూం ఇండ్ల పరిసరాల్లో 30 నుంచి 40 వరకు కుక్కలు తిరిగాడుతున్నాయని, కుక్కల బెడద విషయాన్ని సంబంధిత అధికారులకు సూచించినా పట్టించుకునే నాథులే కరువయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి కుక్కల బెడదను పరిష్కరించాలని కాలనీ వాసులు డిమాండ్ చేస్తున్నారు.



తహసీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మురళీధర్**

**తొగుట, జూలై 25, ప్రభాతవార్త :** కేంద్ర ప్రభుత్వం మెమో నెంబర్ 57 ప్రకారం డీఎస్సీ 2003 ఉపాధ్యాయులకు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి శిలుముల మురళీధర్ అధ్వర్యంలో మంగళవారం తొగుట తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ సీపీఎస్ విధానాన్ని ఎత్తి వేయాలని ఓపిఎస్ విధానాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో నాయకులు శ్రీనకర్‌రెడ్డి, పేడం శ్రీకాంత్, మల్లేశం, భగవాన్, మురళి, లింగం తదితరులు పాల్గొన్నారు.

## అసంపూర్తిగా 'మన ఊరు మన బడి' పనులు



అసంపూర్తిగా మిగిలిపోయిన మన ఊరు మన బడి పనులు

**తొగుట, జూలై 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని గుడికందుల గ్రామంలో మన ఊరు మన బడి ఎన్అర్‌జీఎస్‌తో నిధుల మంజూరైన మధ్యలోనే పనులు నిలిచిపోయాయని వెంటనే పూర్తి చేయాలని ఉప సర్పంచ్ శ్రీకాంత్‌రెడ్డి అన్నారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరులతో అయన మాట్లాడుతూ పాఠశాల ప్రాంగణంలో డైనింగ్ హాల్ వంటగది నిర్మాణం కోసం తీసిని గుంతలలో భారీగా చేరిన నిలిచిందని ఎన్అర్‌జీఎస్ నిధులు విలువ అంచనా రూ. 18 లక్షలను ఇప్పటికే 4 లక్షల 70 వేలు విడుదలయ్యాయన్నారు. పాఠశాల ప్రాంగణంలో ఉన్నటువంటి గుంతలతో విద్యార్థులు ప్రమాదవశాత్తు పడే అవకాశాలు ఉన్నాయని దీనికి బాధ్యులు ఎవరు అని మండిపడ్డారు. ఇప్పటికైనా అధికారులు తక్షణమే చర్యలు తీసుకొని నిలిచిపోయిన పనులను వెంటనే ప్రారంభించాలని కోరారు.

## రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవాలి : ఎఇవో



బీమా దరఖాస్తులు స్వీకరిస్తున్న ఏఈవో సబీహా

**అక్కన్నపేట, జూలై 25, ప్రభాతవార్త :** రైతు బీమాకు దరఖాస్తు చేసుకోని రైతులతోపాటు నూతనంగా పట్టా పాస్‌పుస్తకాలు పొందిన ప్రతీ రైతు దరఖాస్తు చేసుకోవాలి వ్యవసాయ విస్తరణ అధికారి సబిహా అన్నారు. మంగళవారం అక్కన్నపేట రైతు వేదికలో ఈ పథకానికి అర్హులైన రైతుల నుండి దరఖాస్తులు తీసుకుని మాట్లాడుతూ 18 సంవత్సరాల నుండి 59 సంవత్సరాల వయస్సులోపు పట్టాదారు రైతులు భీమా చేసుకోవాలని చేసుకున్న రైతులు ప్రమాదవశాత్తు మరణిస్తే రైతు కుటుంబం రోడ్డున పడకుండా ఉంటుందన్నారు. అర్హులైన రైతులు ఈనెల 30లోపు అక్కన్నపేటలోని రైతు వేదికలో పాస్‌పుస్తకం జిరాక్స్, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డులను అందజేయాలని సూచించారు.

## ఈవిఎంలో ఓటు వేసే విధానంపై అవగాహన



అవగాహన కల్పిస్తున్న రెవెన్యూ అధికారులు

**అక్కన్నపేట, జూలై 25, ప్రభాతవార్త :** మండలంలోని కేశనాయక్ తండా, మబ్బుతండా, మైసమ్మవాగుతండా, కుందన్‌వానిపల్లి గ్రామాలలో మంగళవారం ప్రజలకు హుస్నాబాద్ గిరిదావర్ సుహాని ఆధ్వర్యంలో ఈవిఎం మిషన్ల పని తీరుతోపాటు ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ ఆదేశాలు మేరక ఆర్డీవో బెన్‌షాలోమ్ సూచనలతో వచ్చే ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకునే తీరును వారికి అర్థమయ్యేలా వివరించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ కరీం తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌కు ఓటమి తప్పదు

**-బిజెపి మండల అధ్యక్షుడు శ్రీరాం శ్రీకాంత్**

**వర్గల్, జులై 25(ప్రభాతవార్త):** ఓట్ల కోసం డ్రామాలాడుతున్న బిఆర్ఎస్ పార్టీకి రానున్న ఎన్నికల్లో ఓటమి తప్పదని బిజెపి వర్గల్ మండల అధ్యక్షుడు శ్రీరాం శ్రీకాంత్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన దళితబంధు, బిసి బంధు అర్హులకు కాకుండా బిఆర్ఎస్ పార్టీ నేతలకు కేటాయించడం జరుగుతుందని ఆరోపించారు. బిఆర్ఎస్ నేతలు చెప్పిన విధంగా నడుచుకునే వారికి ఈ పథకాలను అందించడం వల్ల అసలైన లబ్ధిదారులు అన్యాయానికి గురవుతున్నారని అన్నారు. బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సంతకం పెడితేనే ఈ పథకం వర్తిస్తుందని గ్రామాల్లో చోటామోటా లీడర్లు చెప్పడం జరుగుతుందన్నారు. కులాలు, మతాల పేరిత పథకాలను తీసుకువచ్చి ఓట్లు దండుకోవాలని చూస్తున్న బిఆర్ఎస్ పార్టీ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో కుంటుంబ పాలనకు ప్రజలు చరమగీతం పాడుతారని పేర్కొన్నారు.

## సిఎం కెసిఆర్ చిత్రపటానికి క్షీరాభిషేకం

**ములుగు, జూలై 25 (ప్రభాతవార్త):** ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు విఆర్ఏలకు ఇచ్చిన హామీని నెరవేరుస్తూ జీఓ విడుదల చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ ములుగు మండల విఆర్ఏలు మంగళవారం సిఎం కెసిఆర్, మంత్రులు హరీష్‌రావు, కెటిఆర్‌ల చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా విఆర్ఏల ములుగు మండల అధ్యక్షుడు నీరుడి ఆంజనేయులు, ఉపాధ్యక్షుడు చింతకాయల నగేష్‌లు మాట్లాడుతూ సిఎం కెసిఆర్ ఇచ్చిన హామీమేరకు విఆర్ఏలను రెగ్యులరైజ్ చేస్తూ పేస్కేల్ ఇస్తూ తదితర శాఖల్లోకి మారుస్తూ జిఓను విడుదల చేయడం సంతోషకర విషయమన్నారు. ఈ కార్యక్రమంలో విఆర్ఏల సంఘం ప్రధాన కార్యదర్శి పాండాల రాధిక, కోశాధికారి రాగం నర్సింలు, సలహాదారులు రసముల్లా, నవీన్, స్వామి, కళ్యాణ్ తదితరులు పాల్గొన్నారు.



సిఎం కెసిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న విఆర్ఏలు

# అడబిడ్డల కుటుంబాలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం

**ఎమ్మెల్యే రసమయి బాలకిషన్**

**బెజ్జంకి, జూలై 25, ప్రభాతవార్త :**
అడబిడ్డ కుటుంబానికి రాష్ట్ర సర్కారు అండగా ఉంటుందని ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని చీలాపూర్, కల్లెపల్లి, బేగంపేట, రేగులపల్లి గ్రామాలకు చెందిన పలువురు కళ్యాణలక్ష్మీ లబ్దిదారులకు మండల పరిషత్ కార్యాలయంలో చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అడబిడ్డలకు వివాహ కానుకగా కళ్యాణలక్ష్మీ పథకం ద్వారా లక్ష 16 అర్థిక సహాయం అందజేస్తూ కుటుంబానికి ఆసరగా నిలుస్తుందన్నారు. దేశంలో ఎక్కడా లేని ఎన్నో అద్భుతమైన పథకాలతో సిఎం కెసిఆర్ రాష్ట్ర ప్రజల సంక్షేమానికి కృషి చేస్తున్నారని తెలిపారు.

**సరదాగ ఆటో నడుపుతూ**

మండల పరిషత్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మీ చెక్కుల పంపిణీ కార్యక్రమానికి హాజరైన ఎమె ్మల్యే రసమయి బాలకిషన్ మండల పరిధిలోని పెరుక బండ గ్రామానికి చెందిన పోతు సురేష్ ఇటీవల ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన అటోను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి ఎంపిడిఓ కార్యా లయంలో తానే స్వయంగా నడిపారు. అనంతరం వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుగ్గిళ్ల గ్రామానికి చెందిన చెప్యాల సంతోష్ తండ్రి ఇటీవల మృతి చెందగా బాధిత కుటుంబీకులను పరామర్శించి ఓదార్చారు.

**చెరువును సందర్శించిన ఎమ్మెల్యే**

మండల పర్యటనలో భాగంగా కల్లేపల్లి గ్రామం లోగల నాగుల చెరువు మత్తడి దూకుతుండడంతో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ సందర్శించి అక్కడే చేపలు పడుతున్న మత్స్యకారులతో కాసేపు ముచ్చటించారు.



చేపలు పడుతున్న ఎమ్మెల్యే రసమయి బాలికిషన్

అనంతరం వారితో కలిసి చేపలు పట్టారు. అయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, నాయకులు అధికారులు లింగాల నిర్మల, పాకాల మహిపాల్‌రెడ్డి, లక్ష్మణ్, తిరుపతి, కచ్చు రాజయ్య, తిరుపతిరెడ్డి, శేఖర్‌బాబు, శ్రీనివాస్, మోహన్, దీటి రాజు, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.




కొమురవెల్లి చేరుకున్న సైకిల్ యా త్ర

## కొమురవెల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలి

**కొమురవెల్లి, జూలై 25, ప్రభాతవార్త:** కొమురవెల్లి మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ఏర్పాటు చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి దాసరి ప్రశాంత్ డిమాండ్ చేశారు. మంగళవారం కొమురవెల్లి మండల కేంద్రంకు చేరుకున్న సైకిల్ యాత్రకు ప్రజాసంఘాల నాయకులు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ డైట్ చార్జీల పెంపు సా ్వగతిస్తున్నామని కానీ పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలను పెంచాలన్నారు. ప్రభుత్వం ప్రభుత్వ విద్యా రంగాన్ని పట్టించుకోకుండా ప్రైవేటు రంగానికి పెద్ద పీట వేస్తుందన్నారు. విద్యా రంగాన్ని ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందన్నారు. జిల్లా వ్యప్తంగా ఉన్న విద్యారంగ సమస్యలను వెంటనే పరిష్కరించాలన్నారు. జిల్లా వ్యాప్తంగా పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలన్నారు. విద్యారంగంలో ఖాళీగా ఉన్న పోస్టులను వెంటనే భర్తీ చేయాలన్నారు. పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లు, ఫీజు రియంబర్స్‌మెంట్ విడుదల చేయాలన్నారు. సైకిల్ యాత్రలో ఎస్ఎఫ్ఐ నాయకులు రెడ్డమైన అరవింద్, కొ ండ ం సంజీవ్, అముదాల రంజిత్‌రెడ్డి, నాచారం శేఖర్, సంతోష్, సుద్దాల భాస్కర్, తాడురి ప్రశాంత్, భరత్, ప్రశాంత్, మధు, ప్రవీణ్, విక్రం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలలో కనీస వసతులు కల్పించాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్**



తీగుల్ ప్రాథమిక పాఠశాలలో వసతులను పరిశీలిస్తున్న ఎస్ఎఫ్ఐ నేతలు

**జగదేవ్‌పూర్, జూలై 25 (ప్రభాతవార్త):** ప్రభుత్వ పాఠశాలల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, ప్రభుత్వం వెంటనే పాఠశాలల్లో వసతులు కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్ అన్నారు. మంగళవారం జగదేవ్‌పూర్ మండల పరిధిలోని తీగుల్ గ్రామంలో ఉన్న ఎస్సీ హాస్టల్‌లో విద్యార్థులకు వసతులు ఏ విధంగా ఉన్నాయో పరిశీలించారు. అదేవిధంగా ప్రాథమిక పాఠశాలలో నెలకొన్న సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అరవింద్, ప్రశాంత్‌లు మాట్లాడుతూ బిఆర్ఎస్ ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించడంలో విఫలమైందని, పాఠశాలల్లో సదుపాయాలు లేక విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మండలంలోని కొన్ని పాఠశాలలను మన ఊరు మన బడి కింద ఎంపిక చేసినప్పటికీ నేటికీ పనులు పూర్తి కాకపోవడం వల్ల అసంపూర్తి పనుల మధ్యనే విద్యార్థులు విద్యను అభ్యసించాల్సిన దుస్థితి ఏర్పడిందని అన్నారు. వెంటనే ప్రభుత్వం పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు శేఖర్, ప్రశాంత్, సంజీవులు, రంజిత్‌రెడ్డి, భరత్, మధు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు తనవంతు ప్రోత్సాహం

**- త్వైక్వాండోలో బంగారు పతకాలు సాధించిన తరుణ్**

**- అభినందించిన బిఆర్ఎస్ పార్టీ పట్టణ మాజీ అధ్యక్షుడు రావూఫ్**

**తాండూరు, జూలై 25, ప్రభాతవార్త:**
క్రీడాకారులకు తన వంతు ప్రోత్సాహం ఎల్లవేళల అందజేస్తా మని బిఆర్ఎస్ మాజీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రావుఫ్ అన్నా రు. తాండూరు పట్టణంలోని 33వ వార్డుకు చెందిన స్వర్గీయ ఉదయ్‌కుమార్ కుమారుడు తరుణ్(11) బెంగుళూరులో నిర్వ హించే త్వైక్వాండో, కుంపూ పోటీలకు ఎంపికయ్యాడు. అయి తే, ఈ పోటీలలో పాల్గొనేందకు ఆర్థిక ఇబ్బందులు ఉండటంతో విషయం తెలుసకున్న మాజీ పట్టణ అధ్యక్షులు అబ్దుల్ రావూఫ్ తరుణ్‌కు రూ.10వేల ఆర్థిక సహాయం అందజేసి ప్రోత్సహిం చారు. దీంతో తరుణ్ బెంగుళూరులో నిర్వహించిన పోటీలలో పాల్గొని త్వైక్వాండో, కుంపూ విభాగాలలో రెండు బంగారు పత కాలు సాధించాడు. ఈ సందర్భంగా మంగళవారం అబ్దుల్ రా వూఫ్‌ను క్రీడాకారుడు తరుణ్‌తో పాటు కోచ్ శాంతుకుమార్‌లను ఘనంగా శాలువాతో సత్కరించి అభినందించారు.

## గజ్వేల్ ప్రభుత్వాసుపత్రిలో న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

**గజ్వేల్ టౌన్, జూలై 25 (ప్రభాతవార్త):** గజ్వేల్ పట్టణంలోని ప్రభుత్వాసుపత్రిలో మంగళవారం గడా అధికారి ముత్యంరెడ్డి, మున్సిపల్ చైర్మన్ ఎన్‌సి.రాజమౌళి, ఏఎంసి చైర్మన్ మాదాసు శ్రీనివాస్‌లు ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ సాయికిరణ్‌తో కలిసి గర్భిణీ స్త్రీలకు న్యూట్రిషన్ కిట్‌లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలలో పోషకాహార లోపం, రక్త హీనత లేకుండా కాపాడేందుకు ప్రభుత్వం న్యూట్రిషన్ కిట్‌లు అందిస్తుందన్నారు. బిడ్డ పుట్టినప్పుడు కెసిఆర్ కిట్ ఇచ్చినట్లుగానే బిడ్డ కడుపులో ఉండగానే న్యూట్రిషన్ కిట్స్ ఇచ్చే మరో ప్రతిష్టాత్మక కార్యక్రమానికి సిఎం కెసిఆర్ శ్రీకారం చుట్టారని తెలిపారు. ఈ న్యూట్రిషన్ కిట్‌లో కిలో న్యూట్రిషన్ మిక్స్ ఫౌడర్, కిలో కర్జూర, 3 ఐరన్ సిరప్ బాటిళ్ళు, అరకిలో నెయ్యి, 200 గ్రాముల పల్లిపట్టి, ఒక కప్పు, ప్లాస్టిక్ బాస్కెట్ ఉంటాయని తెలిపారు. గర్భిణీ మహిళలు వీటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి ఆర్ఎంఓ డాక్టర్ రాము, మున్సిపల్ వైస్ చైర్మన్ జకియొద్దీన్, కౌన్సిలర్ దుంబాల కిషన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**పంట పొలాలను పరిశీలించిన వ్యవసాయాధికారులు**

**ధారూర్ జూలై25,ప్రభాతవార్త :** ఐదు రోజులుగా కురుస్తున్న వర్షాలతో పొలాల్లో వర్షపు నీరు నిలుస్తు న్నదని , రైతులు పొలాల్లో వర్షపు నీరు నిల్వ ఉండకుండా కాలువలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ సూచించారు. మండల పరిధిలోని ధారూర్ క్లస్టర్‌కు అనుసంధానం గ్రామాలలో పంట పొలాలను మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...పంట పొలాల్లో నీరు నిల్వను తొలగించిన తర్వాత వెంటనే 19 : 15: 19 నానో యూరియా ఎరువులను పిచికారి చేయాల్సిందిగా సూచించారు. అంతేకాకుండా పత్తి పంటల్లో ఆశిస్తున్న రసం పీల్చే పురుగులను నియంత్రించడానికి ఆసిఫిట్ 1.6 గ్రాములు పురుగు మందును ఒక లీటరు నీళ్లలో కలిపి పిచికారి చేయాలని అన్నారు. ఆయనతో వ్యవసాయ విస్తీర్ణ అధికారి సంజీవ్, సంతోస్ ఉన్నారు.

**రైతు బీమాకు దరఖాస్తులు చేసుకోవాలి**

అర్హులైన రైతులందరూ రైతుబీమాకు దరఖాస్తు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి గోపాల్ అన్నారు. ప్రతి రైతు బీమా పొంది ధీమాగా ఉండాలని రైతులకు సూచించారు.

## ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**ధారుర్ జూలై25,ప్రభాతవార్త :**

గత నాలుగు ఐదు రోజులు ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలని డిఎస్పీ కోణం నర్సిం హులు సూచించారు. మండల పరిధిలోని దోర్నాల బ్రిడ్జి, కోట్‌ప ల్లి ప్రాజెక్ట్ , ధారుర్ నుండి నాగసమందార్ వెళ్లే రహదారిని మంగళవారం డిఎస్పీ నర్సింహులు పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ...మరో రెండు రోజులు భారీ వర్షాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిన నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బ్రిడ్జిలపూ నుండి నీళ్లు ప్రవహిస్తుండగా వాహనాలు తీసుకొని వెళ్లరాదన్నారు. అ త్యవసరమైతే తప్ప బయటికి రాకూడదని సూచించారు. ప్రజల కు పోలీసులు అందుబాటులో ఉంటారని, అత్యవసరం ఉంటే 100కు డయల్ చేయాలన్నారు. ఆయనతో ధారుర్ సిఐ రామ కృష్ణ, ఎస్ఐ సంతోష్ కుమార్ ఉన్నారు.

**ఓట్ల నమోదు ప్రక్రియపై బిఎల్ఓలకు శిక్షణ**

**చౌడపూర్ జూలై25,ప్రభాతవార్త :**

మండల పరిధిలోని తహసీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఓటర్ల నమోదు , బిఎల్ ఓల విధులు, 18 సంవత్సరాల నిండిన వారిని గుర్తించి ఓటు హక్కును కల్పించడం , ఆన్‌లైన్ పొందుపరిచే విధానం, బూత్‌స్థా యిలో బిఎల్ఓల బాధ్యతలు, తదితర అంశాలపై బిఎల్ఓలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనీస్ కృష్ణారెడ్డి, లాల్యా నాయక్, సెక్టోరియల్ ఆఫీసర్ ఉమేష్, మణి కుమార్, తహసీల్దార్, అశోక్‌కుమార్ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన డిఎస్పీ

**ధారుర్ జూలై25,ప్రభాతవార్త :**

ధారుర్ పోలీస్ స్టేషన్‌ను మంగళవారం డిఎస్పీ కోణం నర్సిం హులు సందర్శించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.... విధి . నిర్వహణలో అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందిస్తూ శాంతిభద్రతల పరిరక్షణకు కృషి చేయాలని సూచిం చారు. పోలీస్ స్టేషన్ రీ మోడలింగ్ చేయడంతో బాగుందని ,పో లీస్ స్టేషన్ ప్రాంగణంలో మొక్కల సంరక్షించడంతో పాటు పరి సరాలను పరిశుభ్రంగా ఉంచడం పట్ల పోలీస్ సిబ్బంది పనితీ రును మెచ్చుకున్నారు. రానున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధిం చి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ధారుర్ సిఐ రామకృష్ణ, ఎస్ఐ సంతోష్ కుమార్ ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

**శంకర్‌పల్లి, జూలై 25 ప్రభాతవార్త:** చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా శంకర్‌పల్లిన్ల సెక్షన్‌లోని పలు ప్రాంతాల్లో ఈ నెల 26వ తేదీ బుధవారం విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని శంకర్‌పల్లి ఏఈఈ ఆపరేషన్స్ ప్రదీప్‌కుమార్ తెలిపారు. ఉదయం పది గంటల నుంచి సాయంత్రం 5 వరకు మసాని గూడ, లచ్చిరెడ్డిగూడ, కాచిరెడ్డి గూడ, సంకేపల్లి, అంతప్పగూడ, కొండకల్, శేరిగూడ, కొండకల్ తండ, బిడిఎల్ రోడ్డు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగుతుందని తెలిపారు.

# శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ఉండొద్దు

**మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న**

**హుస్నాబాద్ టౌన్, జూలై 25, ప్రభాతవార్త**

శిథిలావస్థకు చేరిన ఇళ్లల్లో ప్రజలు ఉండవద్దని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న అన్నారు. మంగళవారం పట్టణంలోని రెండు రోజులుగా కురుస్తున్న 15వ వార్డులో వర్షానికి కూలిపోయిన ఇండ్లతో పాటు శిథిలావస్థకు చేరిన ఇండ్లను వారు పరిశీలించారు. ఈ సందర్భంగా వారికి జరిగిన నష్టాన్ని అడిగి తెలుసుకున్నారు. వెంటనే వారిని ఆ ఇండ్ల నుండి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. ఇ ండ్లు కూలిన వారికి ప్రభుత్వం నుండి నష్టపరిహారం అందించేందుకు కృషిచేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం మాట్లాడుతూ వర్షాలు ఎక్కువగా పడుతున్న నేపథ్యంలో ప్రజలు అత్యవసర సమయంలో తప్పితే బయటకు రావొద్దని, శిథిలావస్థకు చేరిన ఇండ్లలోని ప్రజలు వెంటనే



ఇంటింటికి తిరిగి జాగ్రత్తలు చెబుతున్న రజితవెంకన్న

సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని సూచించారు. పట్టణ ప్రజలకు వర్షాల వల్ల ఎలాంటి ఇబ్బంది ఎదురైనా వెంటనే ఫోన్‌లో సమాచారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి ఆకుల వెంకట్, కోఆప్షన్ సభ్యులు శంకర్‌రెడ్డి, ఎండి అయూబ్‌తో పాటు తదితరులు పాల్గొన్నారు.

**ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి...**

**హుస్నాబాద్, జూలై 25,ప్రభాతవార్త**

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని మున్సిపల్ చైర్‌పర్సన్ ఆకుల రజితవెంకన్న పిలుపునిచ్చారు. మంగళవారం పట్టణంలోని కేరళా ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో ప్రిన్సిపాల్ బుర్ర రాజేందర్ ఏర్పాటు చేసిన మొక్కలు నాటే కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరై మొక్కలు నాటారు. అనంతరం విద్యార్థులు సేకరించిన వివిధ రకాల పండ్ల విత్తనాలను పట్టణంలోని ఎల్లమ్మ చెరువు కట్టకు వెదజల్లారు. అనంరతం మాట్లాడుతూ ప్రతీ విద్యార్థి కనీసం ఒక మొక్కను నాటి వాటిని రక్షించుకోవాలన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అయిలేని అనితశ్రీనివాస్‌రెడ్డి, కౌన్సిలర్ పున్న లావణ్యసది, పాఠశాల కరస్పాండెంట్ అల్లి శైలేందర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత

**సిద్దిపేట రూరల్, జూలై 25, ప్రభాతవార్త :** సిద్దిపేట పట్టణంలోని హనుమాన్‌నగర్ రెండో వార్డులో గోవిదారం మహేందర్ మరణించడంతో ఈ విషయం తెలుసుకున్న టిపిసిసి సభ్యులు దరిపల్లి చంద్రం బాధిత కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం కుమ్మరి శాలివాహన సంఘం నుంచి బాధిత కుటుంబానికి రూ.5 వేల అర్థిక సహాయం అందజేసి కుటుంబానికి అండగా ఉంటామన్నారు. కార్యక్రమంలో తరిగొప్పుల రాంచంద్రం, దరిపల్లి శ్రీనివాస్, దరిపల్లి ప్రసన్న, మహేష్, వెంకటేష్, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

## పేద కుటుంబాలకు అండగా కాంగ్రెస్ పార్టీ

**డిసిసి ఒబిసి సెల్ చైర్మన్ డాక్టర్ సూర్యచంద్రవర్మ**

**సిద్దిపేట రూరల్(చిన్నకోడూరు), జూలై 25, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని కస్తూరిపల్లి గ్రామానికి చెందిన బండోజు నర్సవ్వ అనారోగ్యంతో మృతి చెందగా ఈ విషయం తెలుసుకున్న డీసీసీ ఓబీసీ సెల్ చైర్మన్ డాక్టర్ లక్కరసు సూర్యచం ద్రవర ్మ మంగళవారం పరామర్శించి ఓదార్చారు. అనంతరం బాధిత కుటుంబానికి బియ్యం, అర్థిక సహాయం అందజేసి కాంగ్రెస్ పార్టీ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. ప్రభుత్వం పేద కుటుంబాలకు అండగా ఉంటూ అర్థిక సహాయం అందించాలన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు జంగిటి శ్రీనివాస్, బంక చిరంజీవి యాదవ్, అజ్జు యాదవ్, కుమార్, రాజు, జిత్తు, సత్యనారాయణ, చెవుల రాజు, దేవరాయ చంద్రశేఖర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం అభినందనీయం

**బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇప్ప దయాకర్**

**రాయపోల్, జూలై 25 ప్రభాతవార్త :** మండల పరిధిలోని సయ్యద్‌నగర్ గ్రామంలో సున్మెడ్ హాస్పటల్ ఉచిత మెగా వైద్యశిబిరాన్ని ఏర్పాటు చేయడం అభినందనియమని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఇప్ప దయాకర్ అన్నారు. మంగళవారం సయ్యద్‌నగర్‌లో సున్మెడ్ హాస్పటల్ ఏర్పాటు చేసిన ఉచిత మెగా వైద్య శిబిరాన్ని బీఇప్ప దయాకర్, సర్పంచ్ మౌలానా, ఉప సర్పంచ్ బాబు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సయ్యద్ నగర్‌లో ప్రతి పేద కుటుంబానికి ఉచిత వైద్యం అందించాలనే లక్ష్యంతో ఈ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశామన్నారు. కాగా ఉచిత వైద్య శిబిరంలో ఈసీజీ, రక్తపరీక్షలు, మూత్ర పరీక్షలు,, బిపి షుగర్ పరీక్షలు చేసి ఉచితంగా మందులను పంపిణి చేసినట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు ఎండి ఇమామ్, ఎండి గౌస్ సల్మాన్, డాక్టర్లు ఎన్ అవినాష్, ఎంబిబిఎస్ ఆర్తో డాక్టర్ సాయి చంద్ర, ఆర్తో డాక్టర్ ప్రియాంక, ఎంబిబిఎస్ ఇన్ ఫర్టిలిటి స్పెషలిస్ట్ షేక్ అబ్బాస్, రాము, ప్రసాద్‌గౌడ్, నాగులు, వడ్డేపల్లి బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు రవి, నాయకులు మస్తాన్ అలీ షేక్ షాదుల్లా, నర్సింలు, సందీప్, శంకర్ తదితరులు పాల్గొన్నారు

## భవన నిర్మాణ పనులను పరిశీలించిన సర్పంచ్



రజక సంఘం భవన నిర్మాణ పనులను పరిశీలిస్తున్న సర్పంచ్ భాస్కర్

**మర్కుక్, జులై 25 (ప్రభాతవార్త):** మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న రజకసంఘం భవన నిర్మాణ పనులను మంగళవారం స్థానిక సర్పంచ్ అచ్చంగారి భాస్కర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిర్మాణ పనులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ నిర్మాణ పనులు త్వరగా పూర్తి చేయాలని సూచించారు. కెసిఆర్ ప్రభుత్వ హయాంలోనే అన్ని వర్గాల ప్రజలు అభివృద్ధి చెందుతున్నారని అన్నారు. ఆయనతో పాటు ఆత్మ కమిటీ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, స్వామి, రాజు ఉన్నారు.

## జిపి కార్మికుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి



మాట్లాడుతున్న వెంకటచారి

**గజ్వేల్ టౌన్, జూలై 25 (ప్రభాతవార్త):** సమస్యల పరిష్కారానికి గ్రామ పంచాయతీ కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా చేస్తున్న సమ్మె 20వ రోజుకు చేరుకుంది. మంగళవారం గజ్వేల్ పట్టణంలోని ఐఓసి వద్ద కార్మికుల సమ్మెలో సిఐటియు జిల్లా నాయకులు వెంకటచారి పాల్గొన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు పరిష్కరించాలని 20 రోజులుగా సమ్మె చేస్తుంటే ప్రభుత్వం పట్టించుకోవడంలేదన్నారు. ప్రభుత్వం సమస్యలు పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుందన్నారు. ఏళ్ళ తరబడి గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈనెల 27న నిర్వహించనున్న సిద్దిపేట జిల్లా కలెక్టరేట్ ముట్టడిని విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు మహాలక్ష్మి, బెజుగామ స్వామి, నాంపల్లి నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రాజీనామా.. బిఆర్ఎస్‌లో చేరిక

**తొగుట, జూలై 25, ప్రభాతవార్త :** మండల పరిధిలోని కానుగల్ గ్రామ మాజీ వార్డ సభ్యులు, మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మాధవ రెడ్డిగారి భాస్కర్‌రెడ్డి మంగళవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అధ్వర్యంలో అ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్ తీర్థం పుచ్చుకున్నారు. కొత్త ప్రభాకర్‌రెడ్డి మాధవరెడ్డికి గులాబీ కుండువా కప్పి పార్టీలోకి అహ్వానించారు. ఈసందర్భంగా ఎంపి మాట్లాడుతూ దుబ్బాక నియోజకవర్గ అభివృద్ధితోపాటు కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ, ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డితోనే అభివృద్ధి సాధ్యమవుతుందని కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి బిఆర్ఎస్‌లో చేరినట్లు భాస్కర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి, తొగుట ఎఎంసి చైర్మన్ దోమాల కొమురయ్య, ఎంపిటిసి కొమ్ము శరత్, నాయకులు లక్ష్మారెడ్డి, ఐలయ్య, అభిత్ పాల్గొన్నారు.



బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్న దృశ్యం

## విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి



మృతి చెందిన పాడి గేదె

**హుస్నాబాద్ రూరల్, జూలై 25, ప్రభాతవార్త :** విద్యుత్ షాక్‌తో పాడి గేదె మృతి చెందిన సంఘటన హుస్నాబాద్ మండలంలోని పొట్లపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. సంఘటనకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. గ్రామానికి చెందిన రైతు జొన్నగడ్డల రాజు మంగళవారం ఉదయం వ్యవసాయ పొలం వద్ద కట్టేసిన బర్రె పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫార్మర్‌కు తగిలి విద్యుత్‌షాక్ తగిలి అక్కడికక్కడే మృతి చెందింది. పాలిచ్చే బర్రె మృతి చెందడంతో రైతుకు రూ. 80వేల నష్టం వాటిల్లి ఉంటుందని గ్రామస్తులు చెబుతున్నారు. దీంతో రైతు రాజు కన్నీరు, మున్నీరవుతున్నారు. ఈ విషయంపై సంబందిత అధికారులు విచారణ జరిపి ప్రభుత్వానికి నివేదిక పంపి నష్ట పోయిన రైతు కుటుంబాన్ని ఆదుకోవాలని రైతు కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు.

